క్లుప్తంగా

'ఎంపీడీవో సేవలు మరువలేనివి'



ఎంపీడీవో చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్

బుగ్గారం: ఎంపీడీవో శ్రీనివాస్ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన బుగ్గారం ఎంపీడీవో శ్రీనివాస్ కుటుంబ సభ్యులను శనివారం కలెక్టర్ పరామర్శించి శ్రీనివాస్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.

సీఎం హామీని నెరవేర్చాలి



ఆందోళన చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

జగిత్యాల: సీఎం హామీని నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు చేస్తున్న దీక్ష శనివారం 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏళ్ల తరబడి సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యాశాఖలో కష్టపడుతున్న ఉద్యోగులకు వెంటనే వేతనాలు పెంచాలన్నారు. వివిధ సంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



వైద్యులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల: రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఖిలాగడ్డ ప్రాంతంలోని ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలోనాయకులు రాజ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందిస్తేనే ఆరోగ్యం

పౌష్టికాహారం అందిస్తేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ గంగమల్లు, సునీత పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై ఫిర్యాదు



సీఐకి ఫిర్యాదు చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

జగిత్యాలక్రైం: జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి గ్రేడ్–2 సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హేమలత ఆస్పత్రిలో మత ప్రచారం చేస్తోందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని శనివారం జగిత్యాల విశ్వహిందు పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో పట్టణ సీఐ వేణు గోపాల్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్, జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, నగర ఉపాధ్యక్షుడు తొటు రాంచంద్రం, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, నాయకులు పాల్గొన్నారు.

యెన్నం శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

కొండగట్టు: మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి దిష్టిబొమ్మను కొడిమ్యాలలో శనివారం దళిత బహుజన నాయకులు దహనం చేశారు.బతుకమ్మ పండుగను కేవలం అగ్రవర్ణాలు మాత్రమే జరుపుకుంటారని, దళిత బహుజనులు జరుపుకోరని అవమానించినందుకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేసినట్లు తెలిపారు.దిష్టిబొమ్మ దహనాన్ని ఎస్సై సందీప్ అడ్డుకున్నారు.కార్యక్రమంలో నాయకులు రాచకొండ చంద్రమోహన్, సురుగు శ్రీనివాస్, కొత్తూరు స్వామి,రాకేశ్, అంజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

జగిత్యాల/కోరుట్ల/రాయికల్/మేడిపల్లి/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/సారంగాపూర్: సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, వసతులు అందించాలని అధికారులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా శనివారం పలు ప్రభుత్వ హాస్టళ్లు, గురుకుల విద్యాలయాలు, కస్తూర్బా విద్యాలయాల్లో అధికారులు కామన్ డైట్ మెనూ ప్రారంభించారు.జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఉమెన్ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మేడిపల్లి గురుకుల పాఠశాలలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లత, కోరుట్ల డిగ్రీ కళాశాలలో ఆర్డీవో జివాకర్‌రెడ్డి, మండలాల్లోని కేజీబీవీలు, వసతి గృహాల్లో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ తప్పకుండా పాటించి, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎంఈవోలు, హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెనూ పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అడిషనల్ కలెక్టర్



ఒడ్డెలింగాపూర్‌లో తహసీల్దార్ ఖయ్యూం



డైట్ మెనూ ప్రారంభిస్తున్న కోరుట్ల ఆర్డీవో

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: ప్రజల భాగస్వామ్యంతోనే జగిత్యాల అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గోలి శ్రీనివాస్, గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ అజర్ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల సమస్యలు

ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం టీఎన్జీవో నూతన కార్యవర్గం ఎమ్మెల్యేను కలిశారు. ఉద్యోగుల సమస్యలు, ప్రయోజనాల గురించి ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, సాహెద్‌బాబు, రవీందర్, రాజేందర్ పాల్గొన్నారు.

జగిత్యాలలోనే ఎక్కువ పల్లె దవాఖానాలు

సారంగాపూర్: రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే జగిత్యాల నియోజకవర్గంలోనే అత్యధికంగా పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో చేపట్టిన పల్లె దవాఖాన నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 21 పల్లె దవాఖానాలు నియోజకవర్గంలో మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి వైద్యసేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డెప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ జమీర్, ఎంపీడీవో గంగాధర్, విండో చైర్మన్ ఏలేటి నర్సింహ్మారెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ రాధ, ఏఈ రాజమల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.



పల్లె దవాఖానాకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో

జగిత్యాల: విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని గిరిజన శాఖ డెప్యూటీ డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. శనివారం ధరూర్ క్యాంప్ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో డీఈవో రాము, సెక్టోరియల్ అధికారి రాజేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

కథలాపూర్: మండలంలో ఇటీవల పలువురు మృతిచెందగా, బాధిత కుటుంబాలను మాజీ ఎంపీ వినోద్‌కుమార్ శనివారం పరామర్శించారు. గంభీర్‌పూర్‌లో మాజీ ఎంపీపీ భర్త గణేశ్, భూషణరావుపేట గ్రామానికి చెందిన దీకొండ సురేశ్ అనే యువకుడు గల్ఫ్‌లో, కరిపెల్లి అంజయ్య అనే రైతు గుండెపోటుతో మృతిచెందారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి

కథలాపూర్: పెరిగిన నిత్యావసర ధరల ప్రకారం ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్నభోజన నిర్వాహకులకు బిల్లులు చెల్లించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు చెన్నవేని దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎంఈవో కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు చెల్లిచడంలేదని, అప్పులు చేసి భోజనం తయారు చేస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో మధ్యాహ్నభోజన నిర్వాహకులు అన్నారపు గంగు, విజయ, బుచ్చమ్మ, శాంత, రాణి తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపిక

ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్‌లో శనివారం జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 22న నాగర్‌కర్నూల్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెరేళ్ల దేవేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయికి అల్లీపూర్ విద్యార్థుల ఎంపిక

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన గణేశ్, మనోజ్, రిశ్వంత్, గోవర్ధన్, మణితేజ, శశిప్రియ, చైత్ర, శ్రీనిధి, నిటీశ, సంజన, విశ్వేశ్‌లు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పీడీ కృష్ణప్రసాద్ శనివారం తెలిపారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఉపాధ్యాయుడికి 'దేవ నాగరి సేవా సమ్మాన్' పురస్కారం



పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు నరేశ్

కథలాపూర్: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన హిందీ ఉపాధ్యాయుడు జుంబర్తి నరేశ్ ×దేవ నాగరి సేవా సమ్మాన్‌॥ పురస్కారాన్ని అందుకున్నట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. నరేశ్ రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్‌లో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. దేవ నాగరి ఉత్థాన్ ఫౌండేషన్ వారు హిందీ భాషా అభివృద్ధికి ప్రతీ ఏటా పురస్కారాలు అందిస్తున్నారు. 2024 సంవత్సరానికి గాను హిందీ ఉపాధ్యాయుడు జుంబర్తి నరేశ్‌కు పురస్కారం అందించారు. ఈసందర్భంగా నరేశ్‌ను ఉపాధ్యాయులు, యువజన సంఘాల ప్రతినిధులు అభినందించారు.

కోటిలింగాలలో భక్తుల సందడి

వెల్గటూర్ : కోటిలింగాల కోటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. షష్ఠి సందర్భంగా గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిల్క్ పార్లర్ ప్రారంభం

కొండగట్టు: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో ఎస్ఆర్‌కే డెయిరీ ఆధ్వర్యంలో మణికంఠ మిల్క్ పార్లర్‌ను శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ప్రారంభించారు.

యాదవుల సంక్షేమమే లక్ష్యం

మల్లాపూర్: యాదవుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్ యాదవ్ అన్నారు. మండలంలోని రేగుంటలో శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. యాదవులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. యాదవుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా కార్యవర్గసభ్యుడు ముక్కెర చంద్రశేఖర్‌యాదవ్, యాదవ సభ్యులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల నాయకుల సంబరాలు

జగిత్యాల: రాజ్యసభ ఎంపీగా కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల బీసీ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు చేపట్టారు. కార్యక్రమంలో సంఘ నాయకులు లక్ష్మీనారాయణ, రాంచంద్రం, వంశీ, రోజా తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే తెలంగాణ తల్లికి రూపకల్పన

ఇబ్రహీంపట్నం: అందరి సమన్వయం, సహకారంతోనే ఆనాడు తెలంగాణ తల్లికి రూపకల్పన చేసినట్లు, ఈ నెల 9న ఆవిష్కరించిన విగ్రహాన్ని తెలంగాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బ తీయడమేనని బీఆర్ఎస్ నాయకుడు, న్యాయవాది జేడీ సుమన్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో మాట్లాడారు. వట్టికోట ఆల్వార్‌స్వామి దాశరథి, తెలంగాణ తల్లి ప్రతిరూపాన్ని తమ కవితలు రచనలో తెలిపారని గుర్తు చేశారు. దానికి అనుగుణంగా ఉద్యమనేత కేసీఆర్‌తో పాటు ఉద్యమకారులు, కవులు, రచయితలు, కళాకారులు అందరిసమన్వయంతో తెలంగాణ తల్లికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులకు రూ.4.64 కోట్లు మంజూరు

మెట్‌పల్లి: నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.4.64కోట్లను మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఈ నిధులతో చేపట్టే పనులకు శనివారం నర్సింగరావు భూమిపూజ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు కొమొరెడ్డి విజయ్‌అజాద్, ఆకుల లింగారెడ్డి, లింగం , తిప్పిరెడ్డి అంజిరెడ్డి, హన్మాండ్లు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మల్లాపూర్: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. శనివారం మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్‌లోని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయాన్ని సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సుద్దపల్లి మల్లయ్యతో పాటు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, నాయకులు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పనులకు భూమిపూజ చేస్తున్న నర్సింగరావు

మల్లన్నకు జువ్వాడి మొక్కులు

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మల్లన్న స్వామి జాతరను పురస్కరించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యాదవసంఘ సభ్యులు తీర్థప్రసాదాలు అందచేసి, శాలువతో సన్మానించారు.

• **కూచిపూడి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ**

జగిత్యాల: హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో జగిత్యాలకు చెందిన చిన్నారులు నిత్యశ్రీ, శ్రీకృతి అత్యంత ప్రతిభకనబర్చి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా జగిత్యాల మేధిని లలిత కళాక్షేత్రం గురువు బొమ్మిడి నరేశ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభినందించారు.

• **నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ**

పెగడపల్లి: మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన పలువురు నిరుపేద వృద్ధులకు అడ్లూరి అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరగొండ సత్యనారాయణ గౌడ్ శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు.

• **బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన బక్కూరి విశ్వనాథం ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి ఆ గ్రామ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక అండగా నిలిచింది. శనివారం గ్రామానికి చెందిన ఐక్యవేదిక నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.56,600ల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు బొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బోడ రాజశేఖర్, దేవదాయ చైర్మన్ దండుగుల అంజిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

• **విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ**

వెల్గటూర్ : మండలంలోని కుమ్మరిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతకుమారి దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థినులు స్నానాలకు ఇబ్బంది పడుతున్నందున గీజర్ అందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, ఆకుల సుమన్, గౌతమ్, నాయకులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బాలో చదువుతున్న బాలికలకు శనివారం రగ్గులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లలిత, ఎస్‌వో మీనాక్షి పాల్గొన్నారు.

• **ఆలయ మెట్ల నిర్మాణ దాతలకు సన్మానం**

పెగడపల్లి: మండలంలోని బతికపల్లి కొచ్చెరువు గుట్టపై వెలిసిన భక్తాంజానేయ స్వామి ఆలయానికి వెళ్లేందుకు కరీంగనగర్‌కు చెందిన కట్కం అనిల్ కుమార్–సరిత దంపతులు, వారి కుమారులు సనత్, విశ్వంత్ రూ. 10 లక్షల వెచ్చించి మెట్లు నిర్మించారు. శనివారం ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యా, మదుసూధనాచార్యలు మెట్లను ప్రారంభించి దాతలను అభినందించి వారిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

• **అబాకస్‌లో ఉచిత శిక్షణ**

జగిత్యాల: పట్టణంలోని పొన్నాల గార్డెన్స్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అడ్లగడ్డ గంగాధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అబాకస్ శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకుడు గంగాధర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 9440444956 సంప్రదించాలని కోరారు.

• **స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి**

కథలాపూర్: త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు గ్రామాల్లోని బీజేపీ నాయకులు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాశ్ అన్నారు.మండలంలోని దూలూర్, తాండ్య్రాల గ్రామాల్లో శనివారం నిర్వహించిన బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతానికి బూత్‌స్థాయిలో కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తే స్థానిక ఎన్నికల్లో గెలుపునకు సహకరిస్తాయన్నారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రావు, మల్యాల మారుతి, దయ్య లక్ష్మినర్సయ్య, నరెడ్ల రవీందర్‌రెడ్డి, జలందర్‌రెడ్డి పాల్గొన్నారు.

• **30 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత**

మల్లాపూర్: పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేంపల్లిలో శుక్రవారం రాత్రి బోలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఎస్సై కిరణ్‌కుమార్, పోలీసులు పట్టుకున్నారు. పీడీఎస్ రైస్‌ను తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు, కానిస్టేబుళ్లు వెంకటేశ్, రత్నాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

• **సుజిత్‌రావును కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

రాయికల్: టీపీసీసీ సభ్యుడు సుజిత్‌రావును మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి జలేందర్ రెడ్డి, నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అబ్దుల్ మసూద్, జక్కుల సాగర్, గుమ్మడి సంతోష్, మండల జనరల్ సెక్రటరీలు మహేశ్, సుధాకర్, ప్రవళిక, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాకేశ్‌నాయక్, మహ్మద్ షాకీర్, బొద్దు గంగాధర్, రాజు పాల్గొన్నారు.

స్తంభం సరిచేశారు..





సాక్షి స్పందన

రాయికల్: మండలంలోని దావన్‌పల్లిలో వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. దీనిపై శనివారం 'సాక్షి'లో ఫొటో స్టోరీ ప్రచురితం కాగా, ఏఈ రాజేశం స్పందించి వెంటనే లైన్‌మెన్ రమణచారి, ఏఎల్ఎంలు సంపత్, వినోద్‌లతో స్తంభాన్ని సరిచేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

సామూహిక అయ్యప్ప పడిపూజ

కోరుట్ల రూరల్: మండలంలోని సంగెంలోని సంఘ మహేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వామి సామూహిక పడి పూజ శనివారం వైభవంగా జరిగింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు,పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో కన్నెగురు స్వామి సుదవేణి భూమయ్య స్వామి, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వై. రాంచందర్ రావు, కాంగ్రెస్ నాయకుడు కృష్ణారావు,జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు,ఆర్ఐ రాజేందర్ రావు, నాయకులు దారిశెట్టి రాజేశ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని రాఘవపేటలో ప్యాక్స్ వైస్‌చైర్మన్ ఉసికెల రాజేందర్ ఇంట్లో శనివారం అయ్యప్ప స్వామి మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కొత్తదాంరాజుపల్లిలో కాంగ్రెస్ నాయకుడు మామిడి రాజశేఖర్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన మహాపడి పూజలో పీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

ఘనంగా దత్త జయంతి

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి అనుబంధ దత్తాత్రేయ స్వామి ఆలయంలో శనివారం దత్త జయంతి (దత్త పౌర్ణమి) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి ఒడ్డున పురాతన దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామివారి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల శివారులోని దత్తాత్రేయ ఆశ్రమంలో శనివారం దత్త జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆరతి గురు మాతాజీ ఆధ్వర్యంలో సప్తహా గురుచరిత్ర పారాయణం చేసి, పలు పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.